మిషన్ భగీరథతో చెరువులకు పునరుజ్జీవం



అల్లం చెరువు సుందరీకరణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్: మిషన్ భగీరథతో చెరువులకు పునరుజ్జీవం ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదే అని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్‌లో రూ.40 లక్షలతో చేపట్టిన అల్లం చెరువు సుందరీకరణ పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో వివక్షతకు గురైన తెలంగాణ రైతాంగాన్ని ఆదుకునేందుకు మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడికతీతను బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. కాలనీ వాసులకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించేందుకు మిషన్ కాకతీయ పథకంలో భాగంగానే అల్లం చెరువు సుందరీకరణ చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సూరారం డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, నాయకులు సంపత్ మాధవ రెడ్డి, కుంట సిద్ధిరాములు, వార్డు సభ్యురాలు పద్మ, కాలే నాగేష్, సమ్మయ్య నేత, నరేందర్ రెడ్డి, అనిల్, కాలే గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కేలండర్ ఆవిష్కరణ



ఎమ్మెల్యే వివేకానంద్‌ను సత్కరిస్తున్న వీర శైవ లింగాయత్ సంఘం సభ్యులు

వీరశైవ లింగాయత్ జగద్గిరిగుట్ట విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కేలండర్‌ను ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్ జగన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ డివిజన్ల అధ్యక్షులు రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, జగద్గిరిగుట్ట శ్రీవేంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు నరసింహ ముదిరాజ్, బస్వేశ్వర్, వీరశైవ లింగాయత్ సమాజ్ అధ్యక్షుడు మల్లికార్జున్, గౌరవాధ్యక్షులు శంకర్, సలహాదారులు బోడపల్లి వీరశెట్టి, సంగమేశ్వర్, ఉపాధ్యక్షులు బస్వరాజ్, రాచన్న, ప్రధాన కార్యదర్శి ఎమ్మాడి వీరేశం తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఓటర్లు 2,534 మంది

- కుత్బుల్లాపూర్‌లో మొత్తం 7,34,051 మంది ఓటర్లు
- రాష్ట్రంలో ఓటర్ల సంఖ్యలో టాప్
- నేడు రాజకీయ పార్టీలకు కొత్త ఓటర్ల ముసాయిదా లిస్ట్



పంపిణీకి సిద్ధంగా ఉన్న ఓటరు జాబితా

కుత్బుల్లాపూర్: ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు అధికారులు కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ పూర్తి చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులకు తుది జాబితా సంబంధించిన ఓటర్ లిస్టును ఈనెల ఆరవ తేదీన అందజేసేందుకు ఏర్పాటు చేశారు. 2024 నవంబర్ 28వ తేదీ నుంచి డిసెంబర్ 28వ తేదీ వరకు గడువు విధించి జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారితోపాటు, ఇటీవల విడుదల చేసిన అసెంబ్లీ ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు లేనివారు సైతం ఫామ్ నెంబర్- 6 పూరించి ఓటరు నమోదుకు అవకాశం కల్పించారు. ఇందుకుగాను మండల రెవెన్యూ కార్యాలయంతో పాటు కుత్బుల్లాపూర్ గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలో దరఖాస్తులకు అవకాశం కల్పించగా కొత్తగా 2534 మంది జాబితాలో చేరారు.

పెరుగుతున్న ఓటర్లు

తాజాగా 2534 మంది కొత్త ఓటర్లు ఎన్నికల అధికారులు కొత్త ఓటర్ల నమోదుకు ఆదేశాలు జారీ చేయగానే కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య పెరుగుతూనే ఉంది. నవంబర్ 29న విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకారం 7,31,517 మంది ఓటర్లు ఉండగా, తాజాగా విడుదల చేసిన జాబితా ప్రకారం 7,34,051కి చేరింది. దీంతో 2534 మంది కొత్తగా ఓటు హక్కు పొందారు. రాష్ట్రంలోనే అత్యధిక ఓటర్లుగా నమోదైన కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో పోలింగ్ స్టేషన్లవారీగా క్షేత్రస్థాయిలో పోలింగ్ అధికారులు పరిశీలిస్తే సుమారు రెండు లక్షలకు పైగా ఓటర్లు ఓటు హక్కు ఇక్కడ ఉన్న స్థానికంగా వారు లేకపోవడం విశేషం. ఈ విషయంపై ఎన్నికల అధికారులను వివరణ కోరగా వారు వచ్చి అడిగితే తప్ప తొలగించమని సమాధానం ఇస్తున్నారు. ఈ నెల ఆరవ తేదీన విడుదల చేసే తుదిఓటరు జాబితా ప్రకారం పురుషులు 3,82,611, స్త్రీలు 3,51,274 ఇతరులు 166 మంది ఉన్నట్లు తెలుస్తుంది.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆల్విన్‌కాలనీ: విద్యుత్ మరమ్మతులు, విద్యుత్ వైర్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు. 11 కేవీ వెస్టర్న్ హిల్స్ ఫీడర్ పరిధిలో హెచ్‌ఎంటీ హిల్స్ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వెస్టర్న్ హిల్స్, అడ్డగుట్ట, 11 కేవీ పోలీస్ స్టేషన్ ఫీడర్ పరిధిలోని హెచ్‌ఎంటి హిల్స్ సబ్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు రోడ్డు నెంబర్ 1 నుంచి 7 వరకు అదే విధంగా 11 కేవీ పీజేఆర్ నగర్, ఎన్‌టీఆర్ నగర్, ఎల్లమ్మబండ, జన్మభూమి ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు ఎన్‌టీఆర్ నగర్, పీజేఆర్ నగర్, జన్మభూమి నగర్, కమలమ్మ కాలనీ, శివమ్మ కాలనీ, చంద్రమ్మ కాలనీ, మహవీర్‌నగర్, సుభాష్ చంద్ర బోస్ కాలనీ, మహంకాళి నగర్, ఇందిరా హిల్స్ నగర్‌లలో విద్యుత్ నిలిపివేయనున్నట్లు తెలిపారు.

మూసాపేటలో:

మూసాపేట: కేపీహెచ్‌బీ 11 కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ భీమ లింగప్ప ఆదివారం తెలిపారు. సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కేపీహెచ్‌బీ 7వ ఫేజ్, హెచ్‌ఎండబ్ల్యూఎస్ వాటర్ వర్క్స్ కార్యాలయం, చిట్కో ఏ, బీ, సీ బ్లాక్ ప్రాంతాల్లో, మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటల వరకు లోధా సబ్ స్టేషన్ పరిధిలో హిందూ అపార్టుమెంట్స్, విల్లాలు, లోధా మెరిడియన్, లోధా బెల్లాజ, ఆర్‌టీవో కార్యాలయం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఆయన తెలిపారు.

మోతీనగర్: విద్యుత్ మరమ్మతుల కారణంగా సోమవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏఈ రాకేష్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవీ మై హోం ఫీడర్ పరిధి అయ్యప్ప సొసైటీ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు సీజీఆర్ స్కూల్ ప్రాంతం, బొల్లినేని హోమ్స్ ప్రాంతం, 11 కేవీ అయ్యప్ప సొసైటీ ఫీడర్ పరిధిలోని సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు రుచి టిఫిన్స్ సెంటర్ ప్రాంతం, ప్లాట్ నెంబర్ 450 నుంచి 490, చంద్రనాయక్ తండా, బాలాజీ టెంపుల్, అయ్యప్ప సొసైటీలో, 11కేవీ పర్వత్‌నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు వివేకానందనగర్, పర్వత్‌నగర్, ప్రభుత్వ హాస్పిటల్ ప్రాంతంలో విద్యుత్ నిలిపివేయనున్నట్లు తెలిపారు.

నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలి



నీటి కాలువ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు

ఆల్విన్‌కాలనీ: అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు అన్నారు. డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డు హోలిస్టిక్ హాస్పిటల్ వద్ద చేపడుతున్న వరద నీటి కాలువ పనులను అధికారులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పలు కాలనీల్లో ప్రజల నుంచి వచ్చిన వినతి మేరకు ప్రాధాన్యత ప్రకారం పనులు పూర్తి చేస్తామన్నారు. ప్రజలు సంయమనం పాటించి ట్రాఫిక్ మళ్లింపు వద్ద క్రమశిక్షణతో అధికారులకు సహకరించాలని కోరారు. ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానన్నారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారులు, నాయకులు, డివిజన్ వాసులు పాల్గొన్నారు.

గోదాదేవి సారె ఉత్సవం



కూకట్‌పల్లి: కూకట్‌పల్లి రామాలయంలో గోదాదేవి సారె ఉత్సవాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మనవరాలు ఐరా, అధిర అమ్మవారి అలంకరణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

కార్పొరేటర్‌కు సన్మానం



ఓల్డ్ బోయిన్‌పల్లి: ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ గంగపుత్ర సంఘం మహిళలు ఆదివారం కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్‌ను కలిశారు. ఆయన జన్మదినం, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేయించి సన్మానించారు.

సెల్‌టవర్ నిర్మాణం వద్దంటూ ధర్నా



సుభాష్‌నగర్: గాజులరామారం డివిజన్ హెచ్‌ఏఎల్ కాలనీలో పారడైస్ ఫంక్షన్ హాల్ వెనకాల నిర్మిస్తున్న సెల్‌టవర్ నిర్మాణాన్ని ఆపేయాలని స్థానికులు ఆదివారం ధర్నాకు దిగారు. కాలనీవాసులు పిల్లలతో సహా హెచ్‌ఏఎల్ కాలనీ కమాన్ దగ్గర రాస్తారోకో నిర్వహించడంతో సుమారు రెండు కిలో మీటర్ల వరకు ట్రాఫిక్ జామైంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సదరు స్థలం యజమాని, కాలనీవాసులను సోమవారం పోలీస్ స్టేషన్‌కు రావాలని, అప్పటి వరకు ఎలాంటి నిర్మాణం చేపట్టవద్దని ఆదేశించడంతో స్థానికులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ధర్నాలో మూర్తి, ఆంజనేయులు కమలాకర్, శ్రీనివాస్ రావు, రామ్మోహన్, పరిష శ్రీనివాస్ పాల్గొన్నారు.

భగవద్గీత ప్రవచనాలు



భగవద్గీతను వివరిస్తున్న ఇస్కాన్ టెంపుల్ జ్యోతి మాతాజీ, పాల్గొన్న భక్తులు

మోతీనగర్: భగవద్గీతను చదివితే మనిషిలో మార్పు వస్తుందని ఇస్కాన్ టెంపుల్ జ్యోతి మాతాజీ అన్నారు. ఆదివారం కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్ అవంతినగర్ తోట సాయిబాబా ధ్యానమందిరంలో భగవద్గీత ప్రవచనాలు చదివి, వాటి వల్ల వచ్చే ఫలితాలు, వాటి సారాంశాన్ని వివరించారు.

డైరీ ఆవిష్కరించిన పీఏసీ చైర్మన్



డైరీ ఆవిష్కరిస్తున్న పీఏసీ చైర్మన్ గాంధీ తదితరులు

ఆల్విన్‌కాలనీ: సాయి హర్ష బిల్డర్స్ అండ్ డెవలపర్స్ అధినేత బలరాం యాదవ్ నూతన సంవత్సర డైరీని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రఘునాథ్ రెడ్డి, రమేష్ యాదవ్, రాజమోహన్ రావు, జైపాల్ రెడ్డి, గణేష్ యాదవ్, ప్రేమ్ సాయి, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలిపిన నేతలు

కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతినగర్ కాలనీ వాసులు గాంధీని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత సంవత్సరాన్ని స్మరించుకుంటూ నూతన సంవత్సరంలో విజయాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తిరుపతిరావు, సింహాచలం, భీమరావు, వెంకటేశ్వర్లు, ముత్తయ్య, అప్పారావు, కేశవరావు, రెడ్డి మోహన్, పోలయ్య, వడ్లచారి, ప్రేమ్‌రాజు, రాము, రవికుమార్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



నిజాంపేట్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పిక్సెల్ ఐ హాస్పిటల్, 191 ఎన్‌టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 191 ఎన్‌టీఆర్ నగర్ గ్రౌండ్ దగ్గర ఆదివారం ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కార్పొ రేటర్ బాలాజీ నాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉచిత కంటి పరీక్షల శిబిరాలను స్థానికుల సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మంజునాథ్, శ్రీనివాస్ రెడ్డి, ఉపేందర్, రాజేష్, పూర్ణ, ప్రేమ్, మధు, మల్లారెడ్డి, నర్సింహా, బేతపూడి రాజు, మోహన్, రామ్ పర్వేష్, ప్రదీప్ నాయక్ పాల్గొన్నారు.

నా కొడుకు కనిపించాడా!

కుమారుడి కోసం తల్లిదండ్రుల గాలింపు



పి. సతీష్



ఓ పార్కులో కుమారుడి ఆచూకీ అడుగుతున్న గంగ

నిజాంపేట్: తన కుమారుడి ఆచూకీ కోసం కనిపించిన ప్రతి ఒక్కరిని అడుగుతూ నగరం చుట్టూ బస్తీలు, కాలనీల్లో కొడుకు ఫొటో పట్టుకుని డిసెంబర్ 3 నుంచి తిరుగుతున్న ఆ తల్లిదండ్రులు పడుతున్న వేదన ప్రతి ఒక్కరిని కలిచి వేస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని అంబేడ్కర్ కోనసీమ జిల్లా కె.గంగవరం మండలం, ఎండగండికి గ్రామానికి చెందిన దాసిగంగా– సత్యానారాయణ దంపతులు ప్రగతినగర్‌లోని ఎలీఫ్ పారిశ్రామిక వాడలో ఓ చిన్న ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.వీరి కుమారుడు సతీష్(24) మందబుద్ధితో ఉన్నాడు.స్వగ్రామానికి వెళ్లిన సతీష్‌ను డిసెంబర్ 2న స్వగ్రామం నుంచి అక్కడున్న కుటుంబ సభ్యుల సహాయంతో రమణ ట్రావెల్స్ బస్సు ఎక్కాడు. డిసెంబర్ 3న ఉదయం కుమారుడిని తీసుకువెళ్లేందుకు తల్లిదండ్రులు జేఎన్‌టీయూ వద్ద వేచి ఉన్నారు. అయితే అప్పటికే జేఎన్‌టీయూ వెళ్లిపోయింది. లింగంపల్లిలో సతీష్‌ను దింపినట్లు బస్సు డ్రైవర్ తెలిపాడు. హుటాహుటిన లింగంపల్లికి వెళ్లగా సతీష్ అక్కడా లేడు. ఎంతకీ ఆచూకీ లేకపోవడంతో రామచంద్రపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇక అప్పటి నుంచి కుమారుడి ఫొటో పట్టుకుని లింగంపల్లి పరిసరాలతో పాటు కూకట్‌పల్లి, పటాన్ చెరు, బాచుపల్లి, నిజాంపేట్, ప్రగతినగర్‌తో పాటు నగరంలోని బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, పబ్లిక్ పార్కుల్లో కనిపించిన ప్రతి ఒక్కరితో ఆరా తీస్తున్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

మూసాపేట: ఎమ్మెల్యే కృష్ణారావు ఆధ్వర్యంలో ఆదివారం బ్రాహ్మణ సంఘాల అపరకర్మల భవన నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కాండూరి నరేంద్ర చార్యులు, అధ్యక్షుడిగా వెంకటప్రగడ వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా ఆదుర్తి పంచగంగేశ్వర్, ట్రెజరర్‌గా నేమాని సూర్యనారాయణ మూర్తి, ఉపాధ్యక్షులుగా రామరాజు, ప్రతాప్ కుమార్, తూండ్ల కమలాకర్ శర్మ, సీపీ రావు, సుశీల, రాజగోపాల్, కోదండ రామయ్య, కార్యవర్గ సభ్యులుగా గోపాలరత్నం, సుబ్రహ్మణ్యం, శేషగిరి, రామన్, నరసింహాచార్యులు, సాయి, భాస్కర్, రమాదేవి, అనిత శ్రీపాద, రమాదేవిలను ఎన్నుకున్నారు.



కేలండర్ ఆవిష్కరణ

కూకట్‌పల్లి: బాలానగర్ సగర సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కేలండర్‌ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సగర సంఘం వారు ఎల్లప్పుడు తనకు అండగా ఉంటారని అన్నారు.

వారి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో దిండు లోకేష్, జానకిరామ్, ఆవుల రవి, గిరి సాగర్, రాజు సాగర్, అర్జున్, నాగరాజు, సురేందర్, గుంటి కృష్ణ, వెంకటలక్ష్మి, జయమ్మ, పూజ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



దానాల్లో అన్నదానం గొప్పది



మోతీనగర్: అన్ని దానాల కన్నా అన్నదానం మహా గొప్పదని శ్రీ శృంగేరి శారద శంకర మఠం మోతీనగర్ శాఖ కార్యనిర్వహణ అధికారి సీఎస్‌ఆర్ మూర్తి అన్నారు. ఆదివారం సువర్ణ భారతి మహోత్సవంలో భాగంగా ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలోని రోగులకు, వారి సహాయకులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సువర్ణ భారతి మహోత్సవంలో భాగంగా వస్త్రదానం, అన్నదానం, చదువులో వెనుకబడి ఉన్న నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సాయం, త్వరలో మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్నామని, రాబోయే రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. కార్యక్రమంలో బిజముల్ల నాగేశ్వరరావు, జయంతి, లక్ష్మీనారాయణ, సుధాకర్, శ్రీరామ్, శ్రీనివాస్, ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సందడిగా సంక్రాంతి ముగ్గుల పోటీ



విజేతకు బహుమతి అందజేస్తున్న కాలనీ పెద్దలు

జీడిమెట్ల: సుభాష్‌నగర్ డివిజన్‌లోని ఎస్.ఆర్.నాయక్ నగర్‌లో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, కాలనీపెద్దలు సత్యనారాయణ, మల్లికార్జున్ రావు, సురేందర్‌రెడ్డి, మధుసూదన్‌రావు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఎం.ఎస్.రెడ్డినగర్ ఫేజ్ 1లో..

కుత్బుల్లాపూర్: జీడిమెట్ల డివిజన్ ఎం.ఎస్.రెడ్డినగర్ ఫేజ్- 1లో ఆదివారం కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి బీజేపీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి భరతసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంపత్‌గౌడ్, నర్సింహారెడ్డి, పరమేశ్వర్ గౌడ్, కరుణాకర్ రెడ్డి, విజయ్, ప్రతాప్ రెడ్డి, భిక్షపతి గౌడ్, బాపిరెడ్డి పాల్గొన్నారు.

బాచుపల్లిలో..

నిజాంపేట్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, బాచుపల్లిలోని కాసాని కౌసల్య ఫామ్ హౌస్‌లో ఆదివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేష్ ముదిరాజ్, 21వ డివిజన్ కార్పొరేటర్ కాసానీ శిరీష వీరేష్ ముదిరాజ్, కాకతీయ కమ్మ సంఘం చైర్మన్ గూడూరి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఫిబ్రవరి 7న ‘లక్ష డప్పులు.. వెయ్యి గొంతులు’



పాటల సీడీని ఆవిష్కరిస్తున్న ఏపూరి సోమన్న, అశోక్ తదితరులు

జవహర్‌నగర్: ఫిబ్రవరి 7న నిర్వహించనున్న ‘లక్ష డప్పులు..వెయ్యి గొంతులు’ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రముఖ కళాకారుడు ఏపూరి సోమన్న పిలుపునిచ్చారు. క్రాంతి కళాబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన 30 ఏళ్ల మందకృష్ణ మాదిగ పోరాటం, ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని ఎలిగెత్తి చూపుదామని.. వర్గీకరణకు అడ్డం వచ్చేవాళ్లకు అర్థమైతలేదా అంటూ పాట రూపంలో కళాకారుడు వెంకటచారి చూపించిన సీడీని జవహర్‌నగర్ ప్రధాన చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ జాతీయ కళామండలి అధ్యక్షుడు ఎన్వై.అశోక్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శివకుమార్‌తో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాంచందర్, కొయ్యడ వెంకటేష్, సదానందం, కూటి శ్రీనివాస్, పరశురాం, యాకస్వామి, నరేశ్, ప్రకాశ్, యాదయ్య, విజయ, శంకర్, కొమురయ్య, ప్రజా సంఘాల నాయకులు, క్రాంతి కళా బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

8న రంగనాయకస్వామి ఆలయంలో దీపోత్సవం

మూసాపేట: కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువు సమీపంలోని రంగనాయక స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ నెల 8న సాయంత్రం 5 గంటలకు దీపోత్సవం ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. అదే విధంగా 10వ తేదీన ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ఉంటుందని తెలిపారు.